యేసుక్రీస్తు అందరికి ప్రభువు★ RNI APTEL /2006/17980 Postal Regd.No. vsp-142/2012-2014
# క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER
POST BO-X NO. : 2, OLD DAIRY FARM POST, ADRASHA NAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346960601, 9490266640, christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in




## శుభాకాంక్షలు

ఆధ్యాత్మిక సామాజిక వార్తా పక్షపత్రిక 'క్రైస్తవనాడు' 8వ వసంతంలో అడుగిడుతున్న సందర్భాన నా తరుపున, నా కుటుంబం తరుపున, మా సంఘ పక్షముగా హృదయపూర్వక శుభాశీస్సులు.

ప్రస్తుత ప్రపంచంలో మానవ జీవన గమనం బహు వేగంగా పరుగెడుతుంది. రోజురోజుకు నూతనత్వం కోరుకుంటుంది. పాతవి గుర్తుచేసుకోడానికి గాని పాటించడానికి గాని సమయం లేదు. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నారు పెద్దలు కాని ఆ సామెత మరుగున పడిపోయింది. సమాజం అంతా క్రొత్తదనాన్నే కోరుకుంటున్నారు. మానవుని శారీరక అవసరాలు, ఆధ్యాత్మిక అవసరాలు, సామాజిక అవసరాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఉన్న దానితో సంతృప్తి చెందుదామనే ధ్యాస ఎవరికి లేదు.

మరల మానవ జీవన గమనాన్ని సరియైన దారిలో పెట్టుటకు క్రైస్తవ పత్రికలు ఒక ముఖ్య సాధనమై యున్నవి. ఆ ప్రయత్నమే 'క్రైస్తవనాడు' గత 8సం॥లగా కృషి చేయుచున్నది. గత 'క్రైస్తవనాడు' సంచికలో సంపాదకీయంలో ఎడిటర్ శ్రీ వై.కనకరాజు గారు 'దేవుని వాక్యమును నిరంతరం చదువుతూ, గ్రహిస్తూ, ఆచరిస్తూ వుంటే మానవుల జీవితాలలో మార్పు దానంతట అదే వస్తుందని వ్రాసారు. అంతేకాకుండా 'క్రైస్తవనాడు' పత్రిక గత అనేక సంచికలలో క్రైస్తవుల బలహీనులు కారు దేశ మెజారిటీ మతస్తులు. క్రైస్తవులను అణగద్రొక్కే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి క్రైస్తవులందరూ ఐక్యతగా వుండి, దేశ అభివృద్ధిని ఆకాంక్షించాలి. సామాజిక దురాగతాలను మరియు క్రైస్తవ నాయకులు, బోధకులు చేస్తున్నా దురాగతాలను కూడా ఎండగట్టి వాటిని వెలుగులోనికి తెస్తూ ధైర్యముగా పత్రికలో ప్రచురిస్తూ క్రైస్తవ సామాజిక, ఆధ్యాత్మిక విలువలను కాపాడుతూ క్రీస్తు ప్రభువుకు మహిమతెచ్చే విధంగా పత్రికను నిర్వహించు చున్నారు. ఇటువంటి గందరగోళ పరిస్థితులలో క్రైస్తవులుగా మన బాధ్యత ఏమనగా, 'క్రైస్తవనాడు' లాంటి పత్రికలను ప్రోత్సహించి, పోషించి సహకరించాలని మనవి. మరొక పర్యాయం 'క్రైస్తవనాడు' పత్రిక యాజమాన్యానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు.



**మాథ్యూపీటర్**
కల్వరి బాప్టిస్ట్ చర్చి, అల్లిపురం, విశాఖ

ఇంటి వాతావరణం, కాలుష్యరహిత ఆహ్లాదకర ప్రకృతి రమణీయతల ఒడిలో...
సేవాభారం కలిగిన వైద్యుల ఆధ్వర్యంలో నడిపింపబడుతున్న
**సంకల్ప ఫౌండేషన్ వృద్ధాశ్రమం**
కాపుసోంపురం-1, ఎస్.కోట, విజయనగరంజిల్లా.
ఫోన్ : 9866596375



- విశాలమైన గదులు
- ఎటాచ్డ్ బాత్రూంలు
- నిరంతర కరెంటు సదుపాయం
- నెలకు నామమాత్రపు ఖర్చు
- 50 శాతం ఖర్చు ఫౌండేషన్‌దే
- ఏ దిక్కులేని వారికే ఉచితం

దాక్టర్ల ప్రర్యవేక్షణలో ఆరోగ్యకరమైన భోజన వసతులు మరియు మెడికల్ చెకప్స్

వివరములకు : సంకల్ప ఫౌండేషన్, షాపు నెం : 9, హేమలతా టవర్స్, జడ్జికోర్టు ఎదురుగా, విశాఖపట్నం.
సెల్ : 9502133318, 9866823195
గమనిక : 50 సం॥ పైబడి తమ పనులు తాము చేసుకోగలిగిన వారికి మాత్రమే!

## ఘనంగా... స్త్రీల కన్వెషన్

విజయనగరం : 'స్త్రీల కన్వెషన్'ను స్థానిక సిమ్స్ ప్లాటినం బాప్టిస్టు చర్చి వారు ఘనంగా జరిపారు. రెండు రోజుల కార్యక్రమంలో స్త్రీలను బలపర్చే కార్యక్రమాలతోబాటు వాక్యాన్ని బలంగా విత్తారు.. పోటీలు నిర్వహించారు.. బైబిలుపై మరింత అవగాహన కల్గించారు.

'బంగారు' బహుమతులనూ ఇచ్చారు. సంఘకాపరి రెవ.జోసఫ్ ప్రకాశ్ వాక్యమందించారు. సంఘ సెక్రటరీ డా.ఆర్.ఎస్.జాన్, ట్రెజరర్ ఎం.ఎ.నాయుడు, సంఘపెద్దలు, విశ్వాసులు తమవంతు సహకారమందించారు. సంఘస్త్రీలు చేసిన శాస్త్రీయ నృత్యం అందర్నీ అలరించింది. శ్రీమతి ఆశాజాన్ మరియు వారి టీం నెల రోజుల ముందు నుంచి చేసిన కృషే అందుకు కారణమని వారిని అభినందిస్తున్నారు విశ్వాసులు.






8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు



# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి : 8 సంచిక : 1 2013 ఆగస్టు 16-31 & సెప్టెంబర్ 1-15




## పెరిగినవెన్నో...!

క్రీ.శ.2006 ఆగస్టు 20న 'క్రైస్తవనాడు' విశాఖలో ప్రారంభించ బడిందన్నది పాఠకులకు విదితమే. 'దేవునికి స్తోత్రము'. ఇప్పటికే రాష్ట్రాలు దాటి లక్షలాది మందికి 'క్రైస్తవనాడు' పేరు చేరువైంది. ప్రారంభించినప్పట్నుంచి ప్రతి దినం 'క్రైస్తవనాడు'కు ఎన్నో బాధ్యతలు పెరుగుతూనే ఉన్నాయి. అయినా సరే, అభివృద్ధికి ఆటంకాల్లేవన్నట్లు సాగి 8వ, సంవత్సరంలో అడుగిడింది. బైబిలుకు సంబంధించినవే గాక అనేక ఇతర శీర్షికలతో అన్ని వయసుల వారిని ఆకట్టుకునే విధాన 'క్రైస్తవనాడు' ప్రతి పక్షం రోజులకు వెలువడుతుందన్న పాఠకుల సాక్ష్యాలు మాపై 'పెరిగినవెన్నో'...! బాధ్యతల్ని అనుక్షణం గుర్తుచేస్తుంటాయి. అప్రమత్తం చేస్తుంటాయి. దేన్నైనా సాధించుట ఎంత కష్టమో, దాన్ని నిలబెట్టుకొనుటకు అంతకంటే కష్టపడాలని అనుభవజ్ఞులంటారు. ఈ విషయం మమ్మల్ని దేవునిలో భయభక్తులతో జీవించేందుకు మాకు మరింత దోహదపడుతుంది. దేవునిలో భయభక్తులున్నవారికి ఆయనే తోడు. దేవుడే తోడున్న వారికి ఏదైనా సునాయాసంగానే అన్పిస్తుంది. అట్టివారు మంచి సాక్ష్య కలిగుంటారు. అది వారికి దేవుని వల్లే లభిస్తుంది. కోట్లాది మందిగల అట్టివారిలో మా కుటుంబాన్నీ ఉంచి పోషిస్తున్న దేవునికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ప్రతిదినం 'క్రైస్తవనాడు' పేపరు ద్వారా మా జీవితాల్లో 'పెరిగినవెన్నో..!' వాటన్నిటా విజయోత్సాహంతో ఊరేగిస్తున్న 'దేవునికి స్తోత్రము'. ఆదరిస్తున్న మీ అందరికీ మా 'వందనాలు'.....

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శనగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C** | *Current Account No.* : **13 96 111 00 00 00 52** | **Andhra Bank**, 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. **IFSC Code : ANDB0001396**

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

| బైబిల్ | | సైన్స్ |
|---|---|---|
| దేవుని మాట | × | శాస్త్రజ్ఞుల మాట |



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

యోబు గ్రంథం నుంచి...

**★ మనుష్యులు చీకటికి అంతము కలుగజేయుదురు - 28:3**

పై మాట నేటి మన జీవితాలలో అక్షర సత్యంగా నిరూపించబడింది. రాత్రివేళలలో మనుష్యులు పగటి వలే పని చేసుకొనునట్లేగాక రాత్రి వేళలలో క్రీడా కార్యక్రమాలు జరుగుటా మనకు తెలుసు. విద్యుత్తు, దీపాలు కనిపెట్టిన మనుషులు తరువాత ప్రపంచ జీవన విధానమే మారిపోయింది. దేవుని గ్రంథంలో వ్రాయబడిన పైమాట చూసి ఆ రోజులలో అప్పటివారు ఎంతో ఆశ్చర్యపోయి ఉండవచ్చు. అప్పటికి వారు ఆ మాట నెరవేర్పు చూడలేదు. ఆ మాట ఇప్పుడు మన జీవితాలలో నెరవేరింది.

**★ జనులు తిరుగు స్థలములకు చాలా దిగువగా మనుష్యులు సొరంగము త్రవ్వుదురు - 28:4**

ఈ రోజు బంగారమైన, వెండైనా, మరేలోహమైనా, ఆఖరుకు బొగ్గైనా మనకు లభించాలంటే సొరంగాలు త్రవ్వి తీయవలసిందే కాని భూమిపై అవి లభించవు. కోలారు గనులు కాని, సిగరేణి బొగ్గు గనులు భూమికి ఎంతో లోతుగా త్రవ్వుతూ తీయుట మనకు తెలిసిన నిజం కొన్ని నగరాల్లో మెట్రో రైలు ప్రయాణం సొరంగ మార్గాల ద్వారానే. దేవుని గ్రంథంలో గల పైమాట నెరవేర్పు ఇప్పటి మన జీవన విధానంలో కొత్తేమీ కాదు, పాతవిషయమే.

**★ నీళ్ళు ఓడిగిలిపోకుండ వారు జలధారలకు గట్టు కట్టుదురు. - 28:11**

ఈ రోజు ప్రపంచ దేశాలు ఒకరివి చూసి ఇంకొకరు నదులపై డ్యాములు నిర్మించి నీటిని నిలువ చేసి ఉంచుట మనకు తెలుసు. నదీ జలాలు వ్యర్థముగా సముద్రంలో కలువకూడదని ఆనకట్టలు కడుతున్నారు. ఆ నీటిని పంట పొలాలకు, త్రాగునీటి అవసరాలకు వాడుట మనకు తెలిసిన సంగతే. ఈ మధ్యే చైనా దేశంలో కట్టిన అతి పెద్ద డ్యాము గురించి టీవీలలో చూపించారు. పాత డ్యామును విరగగొట్టుట కూడా చూపించారు. మన రాష్ట్రంలోనే ఇప్పుడు ప్రభుత్వం అత్యధికంగా ఇటువంటి డ్యాములు కట్టి ప్రజావసరాలు తీర్చుటకు చిత్తశుద్ధిగా పని చేస్తున్నట్లు ప్రకటించుట ప్రతి దినం మనం టీవీలలో, పేపర్లలో చూస్తుంటాము.

ప్రియులారా భవిష్యత్తులో మానవులు ఎలా ఉంటారు, ఏమి చేస్తారు అని మానవ మాత్రులెవ్వరూ చెప్పలేరు. ఇది కాదనలేని నిజం. భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడే అని ఆస్తికులు నమ్ముట తప్పు కాదు సుమా.. పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ద్వారా భవిష్యత్తు చెప్పిన దేవుడు మానవులచే ఎల్లవేళళా పూజార్హుడు. పరిశుద్ధ గ్రంథంలో ఇటువంటి వనేక దేవుని మాటలు కలవు. మీ 'క్రైస్తవనాడు' వాటిని ధారావాహికంగా ప్రచురిస్తుంది.

మీకు తెలిసినవి మీరు కూడా పంపి సహకరించండి. అనేకులకు మేలుకరంగా బైబిలు యొక్క ఔనత్యాన్ని లోకానికి తెలియచేయు వారిలో మీరు ఒకరవ్వండి.

**★ భూమిని దాని స్థలములో నుండి కదలించువాడు ఆయనే - (యోబు 9:6)**

మానవులు చాలాకాలం క్రితం వరకు ఈ భూమి కదలదని సూర్యుడే భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తాడని నమ్మేవారు. నేటి విజ్ఞాన వేత్తలు భూమి కదులుతుందని ఆనాడు బైబిలు నందు వ్రాయబడిన మాట నిజమని అందరూ తెలుసుకునేటట్లు నిరూపించుట మనకు తెలుసు.

**★ శూన్యమండలముపైని భూమిని వ్రేలాడచేసెను (26:7)**

భూమి బల్లపరుపుగా ఉందని భూమి ఎక్కడుందో తెలియని రోజులలోనే భూమి శూన్యంలో వ్రేలాడుతుందని వ్రాయబడిన బైబిలునందు వచనం మానవులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. అది నిజమని నేటి దినాలలో మనందరకు తెలిసిన సంగతే.

**★ పర్వతములను వాటి కుదుళ్ళ సహితముగా బోర్లద్రోయుదురు. (28:9)**

ఈ విషయం నేటి మన జీవితాలలో చూస్తున్నాం. రకరకాల యంత్రాలు కనిపెట్టి మనుష్యులు పర్వతాలకు పర్వతాలనే తీసివేస్తున్నారు. రోడ్లను నిర్మిస్తున్నారు. క్వారీ కొరకు త్రవ్వేస్తున్నారు.

**★ బండలలో వారు బాటలు కొట్టుదురు ( 28:10)**

ఎన్నో పర్వతాలమీద గల ఇళ్ళకు, ఆలయాలకు, ప్రసిద్ధి స్థలాలకు మనుష్యులు బండలమధ్య రోడ్లను నిర్మించుట మనకు ఇప్పటికాలంలో తెలియని సంగతికాదు.

**★ గాలికి ఇంతబరువు ఉండవలెనని ఆయన నియమించినప్పుడు.(28:25)**

నేటి ఆధునిక శాస్త్రవేత్తలు గాలికి కూడా బరువుందని నిరూపించు వరకు పైమాట లోకాన్ని ఎంతో గలిబిలి చేసి ఉండవచ్చు. గాలికి బరువుంటుందని సామాన్యులు ఊహించలేరు.

**★ భూమి లోపల అగ్నిమయమైనట్లుండును. (28:5)**

భూమి లోపల అగ్ని (అత్యధిక ఉష్ణోగ్రత) ఉందని, అది ఇనుప శిలలను కూడా కరిగించేంత గొప్పదని, అగ్ని ద్రావకం వలే మరుగుతుందని శాస్త్రవేత్తలు నేటి దినాలలో చెప్పిన విషయం జగద్వితం.

ఆనాటి మనుష్యులకు అందని సంగతులు మీరు చదివారు. అవి ఈనాడు మానవులు విజ్ఞానంతో నిజమని నిరూపించారు. ఎటువంటి యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులలో వ్రాయబడిన పైమాటలు కల్పనాకథలని కొట్టివేయుటైనా, అనుకొనుటైన పొరపాటు. అవి దేవుని మాటలు. ఆయనే బయలుపరచగా ప్రవక్తలు వ్రాసినవవి. వాటిని చదివి గ్రహించిన వారెవరైనా ఆ సంగతులు మానవ జ్ఞానానికి అతీతమైనవని చెప్పక తప్పరన్నది క్రైస్తవ పండితుల ప్రగాఢ నమ్మకం.

(అనేకమంది పాఠకుల కోరికపై తొలినుంచి ప్రచురించబడిన వాటిని ఇప్పట్నుంచి మరలా ఇస్తున్నాం. చదివి మీ అభిప్రాయాలను వ్రాయండి.)

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?! :*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

*డి.డి లు / ఎం.ఓ లు పంపవలసిన చిరునామా :* **POST BOX NO. : 2, OLD DAIRY FARM POST ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.**

***Head Office :*** **Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.**
9346960601, 9490266640

christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

# 'రాజ్ ఎన్ రాజ్స్ ఫౌండేషన్' ప్రారంభం

సదాశివ్‌పేట్, మెదక్ జిల్లా : స్థానిక సిఎస్ఐ చర్చిలో 'రాజ్ ఎన్ రాజ్స్ ఫౌండేషన్' తరపున సేవా కార్యక్రమాలు ప్రారంభించ బడ్డాయి. స్థానిక సి.ఐ. ఎస్.ఆర్. దామోదర రెడ్డి కార్యక్రమానికి హాజరై బలపర్చారు. ఈ కార్యక్రమానికి పత్తి మల్లేశం, వీరమణి దంపతులు తగు సహకారమందించారు. 'క్రైస్తవనాడు' పేపరు కుటుంబం 'రాజ్ ఎన్ రాజ్స్ ఫౌండేషన్'ను స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆసక్తి కలిగున్నారు. తెలంగాణ ప్రాంతంలో స్థానికులైన బ్రదర్ ఎ. ప్రేమ్‌కుమార్ దంపతులు ఫౌండేషన్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. బ్రదర్ ఎ. ప్రేమ్‌కుమార్ ఎడిటర్‌కు అల్లుడే. కార్యక్రమానికి సహకరించిన స్థానిక సిఎస్ఐ సంఘ కాపరి రెవ. డి. ఎడ్వర్డ్ రాజేందర్ సంఘం తరుపున సహకారం అందించారు. బీదలకు వస్త్ర పంపిణీ, భోజన సదుపాయాలు ఫౌండేషన్ సమకూర్చింది. కార్యక్రమాన్ని సహకరించిన రెవ. డి. ఎడ్వర్డ్ రాజేందర్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.ఆర్. దామోదర రెడ్డి మరియు పత్తి మల్లేశం, వీరమణి దంపతులకు 'రాజ్ ఎన్ రాజ్స్ ఫౌండేషన్'కు సంబంధించిన బ్రదర్ ఎ. ప్రేమ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



సి.ఐ. ఎస్.ఆర్. దామోదర రెడ్డి, రెవ. డి. ఎడ్వర్డ్ రాజేందర్, బ్రదర్ ఎ.ప్రేమ్‌కుమార్ మరియు లబ్ధిదారులు



పత్తి మల్లేశం & వీరమణి దంపతులు

## నిస్సి జిమ్మి బెన్‌హర్, సౌమ్య లు

19 సెప్టెంబర్ 2013న దంపతులు కాబోతున్నారు





నిస్సి జిమ్మి బెన్‌హర్ విశాఖజిల్లాదేవరాపల్లిలో సేవ చేస్తున్న బద్ద లాజరస్ చిన్న కుమారుడు. వీరి జీవితం ప్రభువులో మరింత ఫలించాలని వారి కుటుంబాన్ని ఎరిగిన వారెందరో ప్రార్థిస్తున్నారు. మీరు కూడా ఆ దంపతుల కోసం ప్రార్థించాలన్నది వారికోరిక. 'క్రైస్తవనాడు'పాఠకులు మేలుల విషయంలో ప్రార్థించేందుకు ఎల్లప్పుడూ ముందుంటారన్నది నా బలమైన నమ్మకం. అందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ... మీ కోసం ప్రార్థిస్తున్నానని తెలుపుతున్నాం.

- 'క్రైస్తవనాడు' కుటుంబం.

# వృద్ధాప్యం మానవులకు శాపం కారాదు



పి.ఇమ్మానుయేలు.
చీఫ్ మేనేజరు ఎస్.బి.ఐ, విశాఖ

నీ దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు ధీర్ఘాయుష్మంతుడగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. నిర్గమాకాండం 20:12

దూరంగా ఒక కాకి కూర్చొని ఉంది. దానికి ఆకలిగా ఉంది. చావడిలోని ముసలి ఎద్దుకు కూడా ఆకలిగానే ఉంది. ఎద్దు నోటికి హితంగాచ, అంత పచ్చగడ్డి కావాలి.. దొరకదు. కాకికి ఎద్దు వెన్నుమీద ఉన్న పుండు కావాలి.. దొరుకుతుంది. కాకి పొడిచినప్పుడు ఎద్దుకు బాధగా ఉంటుంది. నొప్పిగా ఉంటుంది. పౌరుషంగా ఉంటుంది. అంతలోపే ఏడుపు కూడా ఉంటుంది.

ఇప్పుడది పనిచేయలేని ముసలి ఎద్దు- వ్యవసాయానికి పనికిరాని ఎద్దుకావచ్చుకాని ఒకప్పుడు ఆ ఎద్దు ఎలా బతికింది రాజులా బతికింది. దాని యజమాని దానిని చూసి గర్వ పడేవాడు. దానికి తోడుగా జత ఎద్దును తీసుకొనివచ్చి రెండిటినీ బాగా అలంకరించి ఊరంతా ఊరేగించి పొంగిపోయేవాడు. "నా ఎద్దుల శౌర్యాన్ని చూస్తారా? అని బండి మీద పుట్టెడు వడ్ల బస్తాలను వేసి ఆ బరువును చేరువులో ఈ మూలనుంచి ఆ మూలవరకూ నా ఎద్దులు లాగుతాయి చూడండి. అని సవాలు చేసాడు. ఊరు ఊరంతా ఆ పరాక్రమం చూడడానికి జమ అయ్యింది. అంతటా ఉత్సవం- ఎద్దులకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. యజమాని చర్నాకో తోపకముందే అవి అంత బరువును, పుట్టెడు వడ్లను ఈడ్చి అవతల పారేశాయి. ఆ పరాక్రమం నేడు ఆ ముసలి ఎద్దుకు గుర్తుకు వచ్చింది.

ఇవాళ ఆ పరాక్రమాన్ని ఆ యింట్లో గుర్తు చేసుకొనేవారు ఎవరూ లేరు. మురిపెంగా ఆ విషయాన్ని మాట్లాడుకొనేవారూ లేరు. "నా జత ఎద్దు అదృష్టవంతురాలు ముందే చనిపోయింది" అనుకొంది ఆ ఎద్దు.

కాకి మళ్ళీ కావుమంది. ఎద్దు పుండు దానికి రుచి. అదివస్తే? వచ్చి పుండును పొడిస్తే? తోకతో కూడా విసురుకోలేని పరిస్థితి" అని ఎద్దు దీనంగా అనుకొంది. యజమాని దానిని పట్టించుకోడు. ఇప్పుడు అతడి ధ్యాసంతా క్రొత్తగా కొట్టంలోకి చేరిన జోడు ఎడ్లగురించే. వయసు ఉండి కళకళలాడుతున్న ఆ జోడు ఎడ్లను చూసి అతడు మురిసిపోతున్నాడు. తనని చూసి? రోత పడుతున్నాడు.

ఒరేయ్!.. అప్పుడే మర్చిపోయావా? నేను నీ దగ్గరకు వచ్చిననాడు నువ్వు ఉత్త పది ఎకరాల అసామివి... ఇవాళ? యిరవై ఎకరాలకు కామందువి... నా రక్తమాంసాలను ఏకం చేస్తేనే కదరా అవినీకు వచ్చింది? అనుకొంది ఆ ఎద్దు. కాని ఆ మాటను ఆ యింట్లో ఎవరు అనుకొంటారు? ఎవ్వరూ అనుకోరు. ఆ యింట్లో కుక్కిమంచంలో కూచుని ఉన్న యజమాని తండ్రి తప్ప.

ఆయన పనికూడ అయిపోయింది. కుటంబం కోసం తన శక్తిని ధారపోసీ ధారపోసీ అంతా ఆవిరి అయిపోయింది. ఇవాళ ఆ ముసలాయన వల్ల ఆ కుటుంబానికి ఎటువంటి లాభంలేదు. అందుకే అతడిని మూల కూర్చోపెట్టారు. మూలనే ఉంచేశారు. కొడుకు పట్టించుకోడు. కోడలు సరిగ్గా అన్నం పెట్టదు. పిల్లలకి తాత అంటే గౌరవంలేదు. గౌరవం కలిగించే మాటలు పిల్లలతో చెప్పాలని ఆ తల్లిదండ్రులకు లేదు.

అప్పుడప్పుడూ ఆ ముసలాయన, ఎవరూలేని సమయం చూసుకొని ముసలిఎద్దు దగ్గరకు వచ్చి కన్నీళ్ళు పెట్టుకుంటాడు. నీ బాధనాకు తెలుసు అన్నట్లుగా చూస్తాడు. ఆ మాటకొస్తే ఆయన బాధమాత్రం ఆ ముసలి ఎద్దుకు తెలియదా?

అదిగో ఆ ముసలాయన్ని కాకిలా పొడవడానికి ఆయన కోడలు వస్తోంది. ఎద్దుకండను పొడవడానికి కాకిరెక్కలు ఆడిస్తోంది. అబ్బా ఎంత బాధగా ఉంటుందో.

వయస్సు మళ్ళిన ఎద్దులను కొనేందుకు కబేళాలు ఉన్నట్టు వయస్సు మళ్ళిన తల్లిదండ్రులను కొనే కబేళాలు లేవు. ఒకవేళ ఉంటేగింటే మనిషి జాతి నిర్మొహమాటంగా వారికి తమ తల్లిదండ్రులను తరలించగలరని దశాబ్దాలు క్రితమే శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. దశాబ్దాలు గడిచిపోయాయి. అదృష్టవశాత్తు అలాంటి కబేళాలు రాలేదు. కాని వాటికి బదులుగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లు, వృద్దుల శరణాలయాలు, కన్న బిడ్డలు ఉండగా కూడా అనాథలుగా చనిపోయేవారికి దహన సంస్కారాలు చేసే సంస్థలు పుట్టుకొచ్చాయి.

మనం పుడితే నిద్ర మానుకొని జోలపాడి, నిద్ర పుచ్చిన తల్లిదండ్రులు, మనకు జర్వంకాస్తే వాళ్ళ వళ్లు వెచ్చబడ్డ తల్లిదండ్రులు, మనకు దెబ్బ తగిలితే వాళ్ళ కళ్లల్లో నీళ్లు ఉబికే తల్లిదండ్రులు, ఎన్ని ఆశలు పెట్టుకొని, ఎన్ని ఆత్రాలు పెట్టుకొని, ఎన్ని అపురూపాలు అల్లుకొని బిడ్డలను సాకి తరించి ఉంటారు. ఇవాళ వయసు ఉడిగినంత మాత్రాన వారు కానివారౌతారా?

ఇప్పుడు మనం తప్పకుండా రాయి తీసుకొని కాకిని ఎగరగొట్టాలి. ముసలి తల్లి దండ్రుల చేతిలోని ఊత కర్రలను అవతల పారేసి మన భుజాన్ని అసరాగా యివ్వాలి. ప్రతి పండుగ కాలంలోను మన పెద్దల ఒడిలో క్రొత్త బట్టలు పెట్టి కృతజ్ఞతా పూర్వకంగా వారికి నమస్కరించాలి. అలా చేస్తేనే మానవులం, చేయకపోతే? దానవులం!!!

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | ఫలం - నిష్ఫలం

అతడు పైకి సౌమ్యంగా కనిపిస్తాడు. చూపుల లోతులు చూస్తే మాత్రం, అండ పిండ బ్రహ్మాండాలను అరచేతిలో ఇముడ్చుకున్నాడా అనిపిస్తుంది. ఒకరోజు, చుట్టూ గుమిగూడిన జనానికి ఓ కథ చెప్పాడు.

గింజలు చల్లడానికి వెళ్ళిన రైతుకథ. దారిపక్కన పడ్డగింజలు పక్షుల పాలయ్యాయి. మట్టిలోతుగా లేని రాతినేల మీద పడ్డని వేరు లోతుగా పారక మొలిచినట్లే మొలిచి సూర్యరశ్మివేడికి వాడిపోయి, ఎండిపోయాయి. ముళ్ళ మొక్కల్లో పడ్డ వాటిని అవి పెరగనివ్వలేదు. కొన్ని గింజలు మాత్రంసారవంతమైన నేల మీదపడ్డాయి. కుప్పలు తెప్పలుగా పండింది పంట.

ఎవరికిఎంతవరకు అర్థమైందో గానీ, శిష్యులకు మాత్రంఅంతరార్థం అయనే విప్పి చెప్పాడు. రైతు, దైవ వార్తాహరుడు. గింజలు దైవసందేశాలు. గింజలు పడ్డ స్థలాలు మానవ హృదయాలు. కొందరు దారిన పోతూ విన్నట్టుగా వింటారు. దుష్ట స్నేహితులనే పక్షులు ఆ మాటలను నాటుకోనివ్వవు. కొందరు సందేశాలు వింటారు. మెచ్చుకుంటారు. ఇకనుండి మంచిగా ఉంటామని నిర్ణయించుకుంటారు. మాటలు నాటుకున్నా మట్టిలో లోతులేక వేరు పారదు. మరొక రకం మనుషులుంటారు. స్వామివారి సందేశాలు వింటారు. అవతలకు వెళ్ళగానే సంసార సాగరం వారిని ముంచేస్తుంది. ముళ్ళ మొక్కల్లోపడతారు. మత్తుగా పడుకునే గొంగళి పురుగులు చిరిగిన కోట్లున్న కోటీశ్వరరావులు. వీపున పాపాల మూటలున్న వీరేశ్వరరావులు. యోగీశ్వరుల్లా నటించే జోగీశ్వవరరావులు. నిరువయోగంగా చనిపోయే నీరేశ్వరరావులు. ముళ్ళ పొదలు మొక్కల్ని తొక్కేస్తాయి. సత్యసందేశాలకు సత్ఫలితాలు శూన్యం.

ఇక ఉత్తములుంటారు సుసందేశాలు సూటిగా నాటుకుంటాయి. బ్రతుకు బాటను మార్చుకుంటారు. కుంచెడు మంచి మాటల గింజలు సంచుల కొద్దీ ధాన్యాన్ని పండిస్తాయి. ముప్పయి, అరవై, నూరంతల పంట, సత్సందేశాలు కొందరికి ఫలం. కొందరికి నిష్ఫలం.

ఈలోకోత్తర సందేశాన్ని అందించిన వాడు యేసుక్రీస్తు చిన్నరైతన్న సౌమ్యంలో చిదంబర రహస్యాలు. ఇందులో పాపపుణ్యాల ప్రసక్తి ఉంది. నీతిమాటల లోతులున్నాయి. ఇలాంటి బోధలు కోకొల్లలుగా ఉన్న పుస్తకం బైబిల్లో భాగమైన 'కొత్త నిబంధన' గ్రంథం. క్రైస్తవేతరులకు చక్కగా బోధపడే సులభశైలిలో వెలువడింది. 564 పేజీలు, పోస్టుకార్డు మీద వ్రాస్తే చాలు, మీ చిరునామాకు ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చి' ముప్పై సంవత్సరాల వేడుక!





**సెప్టెంబర్ 17, అడ్డరోడ్డు, విశాఖజిల్లా :** సీనియర్ పాస్టర్, దివంగత నేత రెవ.బి.జె.వి ప్రసాద్ ముప్పై ఏండ్ల క్రితం ప్రారంభించిందే 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చి'. అడ్డరోడ్డులో మొదలైన ఆ సేవ పరిసర గ్రామాలకూ విస్తరించింది. ఇప్పుడది ఆయన కుమారుడైన డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్ ద్వారా రాష్ట్రమంతా విస్తరిస్తుందన్న సాక్ష్యాన్ని ఆ ప్రాంత కాపర్లిస్తుంటారు. ఎన్నో క్లిష్టపరిస్థితుల్లో సేవ ప్రారంభించబడిందని తన గాజు తదితర బంగారు వస్తువులూ సేవకోసం అమ్మేసామని శ్రీమతి బి.అమ్మాజీ చెప్పారు. ఈమె రెవ.బి.జె.వి ప్రసాద్ సతీమణి. యలమంచిలి బాప్టిస్టు సంఘంలో ఓ కొమ్మిగానున్న రెవ.బి.జె.వి ప్రసాద్ ఓ చెట్టుగా 'క్రైస్ట్ సాల్వేషన్ చర్చి'ద్వారా ఎదిగి ఎందరికో నీడనిచ్చారని కాపర్లు, బాప్టిస్టు సంఘ చరిత్ర ఎరిగిన పాస్టర్ కృపానందం. సాక్ష్యమించారు. ఆ చెట్టే ఓ మహా వృక్ష మయ్యేందుకు రెవ.బి.జె.వి ప్రసాద్ కుమారుడైన డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్ చేస్తున్న కృషి ఎన్నదగినదన్నారు. సీనియర్ పాస్టర్, క్రైస్తవ నాయకులైన రెవ.బి.జె.వి ప్రసాద్ ఆయన సేవలు 'క్రైస్తవనాడు' పాఠకులు గతంలోను చదివారు. వచ్చేనెల అక్టోబర్ 17కి ఆయన ప్రభువులో నిద్రించి అపుడే నాలుగేండ్లు గడిచాయంటే నమ్మలేకున్నామన్న విశ్వాసుల వేదన వినేదెవరు? ప్రభువు తప్ప!



# సువార్త, వాక్యపరిచర్యల్లో ముమ్మరంగా... పాస్టర్ శివశంకర్ లాజరస్

**ఆరికతోట, విశాఖ జిల్లా, ఆగ్రా న్యూఢిల్లీ :** ప్రతి మూడునెలలకోసారి 'సువార్త దండయాత్ర' పేరట ఎన్నో ప్రాంతాలకు పాస్టర్ శివశంకర్ లాజరస్ మరియు సీయోను సంఘస్తులు వెళ్తుంటారు. అందులో భాగంగానే 'ఆరికతోట' గ్రామంలోను పరిసర ప్రాంతాల్లోను సువార్త జరిపారు. అలాగే 'ఆగ్రా'లోను వాక్యపరిచర్య చేసేందుకు పాస్టర్ శివశంకర్ లాజరస్ ఆహ్వానించబడ్డారు.





**లోకోక్తి :** ➤ చాలామంది సలహాలు పొందుతారు కానీ వివేకవంతులే వాటినుంచి ప్రయోజనం పొందుతారు. - సర్వేపల్లి రాధాకృష్ణ.



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

## దేవునికి పక్షపాతం లేదు.. అందరి హృదయాలు ఒకటే! హృదయంలో నిండేదేంటి?

- బ్రదర్ వైకెయార్

మనలో ప్రతి తరంలోను ఒకరికొకరికి మధ్య అనేక భేదాభిప్రాయాలుండుట చూస్తున్నాం. వ్యక్తిగత జీవితాల్లో అభిప్రాయాభేదాలుండుట సహజమే! కానీ... దేవుని వాక్యంలోను, సంఘాల నడుమ పద్ధతుల్లోను భేదాలుండుట విన్నవారికి చూసేవారికి అసహజంగా కన్పిస్తాయి. అందువల్ల అనేకచోట్ల దైవవాక్య వ్యతిరేక శక్తులు ప్రబలుచుండుట కూడా చూడగలం. దీనంతటికి ఒకేఒక కారణం మనలో అనేకులు లేఖనాలను దైవోద్దేశంతో హృదయాల్లో నింపుకొనకపోవుటేనన్నది నిర్వివాదాంశం. దేవుని వాక్యంలో మానవ హృదయానికెంతో ప్రాముఖ్యముంది. కాబట్టి మన హృదయం ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలి? ఏం చేయాలన్నది ఎరుగుట నేడెందరికో అత్యవసరం. అది ఎరిగిన వారందరూ దేవునిలో ఎదుగుతూ మరనేకులకు ఆదర్శంగా జీవించగలరు.

ముందుగా మన హృదయం ఎలా ఉండాలి? అన్న ప్రశ్నను గూర్చి లేఖనం ఏం చెప్పింది?

దేవుడు మనల్ని నిరించేప్పుడు మన హృదయాన్ని ఎలా నిర్మించారో అలానే ఉండాలి. మనం ఎదుగుతున్న కొలది ఆ హృదయంలో దేవుని వాక్యాలే నిండాలి. తద్వారా మన బ్రతుకు పండాలి. దేవునికి పక్షపాతమేమియు లేదని లేఖనాలను బట్టి మన మెరుగుదుము. కాబట్టి పక్షపాత మేమియు లేని దేవుడు భూలోకనివాసులందరి హృదయాలను ఒకేలానే నిర్మించారని లేఖనం సాక్ష్యమిస్తుంది.

★ **భూలోక నివాసులందరి వైపు ఆయన చూచుచున్నాడు. ఆయన 'వారందరి' హృదయములను ఏకరీతిగా నిర్మించినవాడు.**

పై వాక్యాన్ని బట్టి దేవుడు మన (లోకులందరి) హృదయాలను ఏకరీతిగా చేసారని గ్రహించగలుగుతున్నాం. హృదయమనేది మనుష్యుల్లో ఒక ఖాళీ జాగా లాంటిదని గ్రహించాలి. ఆ ఖాళీ చోటులో ఏవైనా నిలుపుకోవచ్చు. అవి మంచి మాటలైనా, చెడుమాటలైనా. ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు మాటల్లో.. హృదయం 'నిండిన' దాని బట్టి నోరు మాట్లాడుతుందని కన్పడుతుంది. కాబట్టి మానవులెవరైనా తమ తమ జీవితాలను నడుపుకొనేందుకు హృదయమన్నదే ముఖ్యమని గ్రహించాలి. హృదయంలో నిండింది మనిషి మస్తిష్కంలో రూపుదిద్దుకొని ఆ మనిషిని నడిపిస్తుందని బైబిలునందున్న లేఖనాలను బట్టి గ్రహిస్తున్నాం. అందువల్ల హృదయాన్ని గూర్చి 'లేఖనాలు' ఏం వెల్లడి పరుస్తున్నాయో గ్రహించాలి. వాటిని మన బ్రతుకుల్లో అన్వర్తించుకొని ప్రభువన్నట్లు లోకానికి మనమొక వెలుగులా ప్రకాశిద్దాం. తద్వారా యేసుక్రీస్తు నెరుగని వారెందరికో ఆయనను గూర్చి ప్రకటిద్దాం. తండ్రియైన దేవుని చిత్తాన్ని మన కుటుంబాల్తో సహా మహిమపరుద్దాం. ఇక హృదయాన్ని గురించి....

హృదయమన్నది ఓ ఖాళీగానున్న భాగమని పైన మనం చెప్పుకున్నాం. దాంట్లో ఏవి నింపుకుంటే అవసరానికి వాటినే మనం వాడగలం. కాబట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు వారి మాటలను బట్టి మన హృదయాల్లో నింపుకొనే వాటి విషయమై జాగ్రత్త పడదాం. మన హృదయాల్లో ఏవేమి నింపితే మనమనే మాట్లాడతామని చెప్పిన యేసు పలికినదోసారి చదువుతూ ముందుకు సాగుదాం...

★ **హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును గదా.**

పై వాక్య భావాన్ని బట్టి మన హృదయమనే ధననిధిలో దేవుని గూర్చిన మాటలు నింపుకోవాలి. ఎప్పట్నుంచి నింపుకోవాలి? బాలుడుగా ఉన్నప్పట్నుంచేనంటుంది బైబిలు. అవి మన నోటనుండి బయటకొచ్చేటప్పుడు మన కుటుంబీకులు, స్నేహితులేగాక వినిన వారనేకులకు ఆదరణతో బలపరుస్తాయి. తద్వారా వారూ దేవునిలో ఎదిగి లోకానికి తమవంతు సేవ తాము చేయగలరు. మరణపర్యంతము దేవుని యొద్దకు తమ ఆత్మను చేర్చుకొను భాగ్యాన్ని పొందగలరు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా చెడువిషయాలతో తమ హృదయాన్ని నింపుకొంటుంటే వారంతకంతకు చెడిపోయి తమ తరమువారికి కంటకులుగా మార్తారనుటకు ఎటువంటి సందేహమును లేదన్న బైబిలు పండితుల మాట ఎంతైనా ఆలోచించదగిందే!

8వ, సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

చాకిరేవు -ఎడిటర్

## ఎందరో బోధకులు... దౌర్భాగ్యులు?!..

బాడీగార్డుల నడుమ రక్షణ(?) వారికి, యేసు వల్ల రక్షణ విశ్వాసులకు! ఇదేం చోద్యం?!

వారి చుట్టూ తొట్టిగ్యాంగ్.. విశ్వాసుల్ని అడ్డుకుంటారు.. దరి చేరనివ్వరు!

**దేవుని గురించి :**

■ **దేవుడే బయల్పరచారు...!**
ఇదోరకమైన మోసం!

■ **ఆయన్ను చూచాం...!**
ఇంతకంటే మోసంలేదు!

**దేవుని కోసం :**

■ **చర్చి కట్టాలి..ప్రార్థించండి!**
ఇదో రకమైన ముష్టెత్తుకోవడం!

■ **ప్రార్థనా గోపురం కట్టాలి...!**
అందమైన అబద్ధం!

■ **పెద్ద స్టేడియం నిర్మించాలి...!**
అత్యున్నత మోసం!

**కుటుంబం కోసం:**

■ **మేం ప్రార్థిస్తాం..కానుకలు పంపండి...!**
మీరు మాపై ఆధారపడండి!

■ **సంపూర్ణ రాత్రి ప్రార్థనకు రండి...!**
అసంపూర్ణంగా జరుగుతుంది!

■ **దశమ భాగాలు మీ సంఘాలకే.ఆపై మాకు పంపండి..!**
ఇది విశ్వాసుల్ని భ్రమకు గురిచేసి బురిడీ కొట్టించడమే!

■ **మీరివ్వకుంటే టివి పరిచర్య(?) ఆగిపోతుంది...!**
విశ్వాసుల్ని అడిగి మొదలెట్టినట్లు!

■ **ఇన్‌స్టాల్‌మెంట్లుగానైనా పంపండి..**
**ఆశీర్వదించబడతారు.**

■ **స్పాన్సర్ చేసి బాగుపడ్డారు.. మీరూ స్పాన్సర్ చేయండి.!**

■ **కొబ్బరి నూనె / రుమాలు కొనండి, మీ జబ్బులు మాయం.**

■ **చేదు నీళ్లు మధురం చేస్తాం.. తెస్తే చేయలేరు.**
ఇవేనా యేసు చేయమంది?!

**ఇలా ఇంకెన్నో రకాలుగా విశ్వాసులను, ఇతరులను మోసాలు చేస్తూ పబ్బం గడుపుకొంటూ ఘనమైన బోధకులుగా చలామణి అయిపోతున్నారెందరోనని బైబిల్లో పట్టున్నవారు తమ విచారాన్ని వ్యక్తపరుస్తున్నారు. అట్టివారి మోసాలను కట్టడిచేయాలి. సత్యమేంటో ప్రజలకు తెలపాలి. ఇందుకు 'క్రైస్తవనాడు' పేపరే తగినదంటూ రాష్ట్రవ్యాప్తంగా అత్యధికులు భావిస్తున్నారని వింటున్నాం. వారందరికి మా విన్నపమొకటే. ఇప్పటికే అలాంటి మోసగాళ్లలో కొందర్ని బహిరంగపరిచింది 'క్రైస్తవనాడు'. పైన చదువబడిన అనేక విషయాల్లో ప్రతి దానికి వివరణ వచ్చే 'క్రైస్తవనాడు'ల్లో చదవండి. సత్యాసత్యాలను మీకు వీలున్నంతమట్టుకు మరనేకులకు తెలపండి.**

## 'క్రైస్తవనాడు'కు జీవిత చందా అక్కర్లేదు!

### 'క్రైస్తవనాడు' ఏం చెప్పినా అవన్నీ బైబిలుకు అనుకూలమే!

'క్రైస్తవనాడు' ఏనాడూ జీవిత చందాలిమ్మని ప్రచురించలేదు. ఇది 'క్రైస్తవనాడు'కే చెల్లింది. అలా అడుగుట బైబిలుకు వ్యతిరేకం కాబట్టి. ఎంత దొరికితే అంత చొప్పున విశ్వాసులనుంచి దండుకోడానికే 'జీవితచందా' ఉపయోగపడుట కడుశోచనీయం. రేపటి గురించి చింతించొద్దని బైబిలంటే ఏకంగా 'జీవితం' మొత్తానికి ఎలా అడగ్గలం?! జీవితమంటే ఎవరిది? చందాకట్టే పాఠకులదా? లేక పత్రికదా? ఆలోచించాలి. జీవితచందా పాఠకులు కట్టేరనుకోండి! ఆ పాఠకులు బ్రతికున్నంత కాలం పత్రిక పంపాలా? ఎన్ని సంవత్సరాలు? ఆ పాఠకులు చనిపోయిన తర్వాత సంగతో? ఆ పాఠకుల ఇంట్లో వారెవరైనా మళ్లీ చందాకట్టాలా? లేక అలా పంపుతూనే ఉంటారా? పాఠకులు చందా కట్టిన తర్వాత ఆ పత్రికో లేక పేపరో ఎంతకాలం నడుస్తుంది? ఇంతకాలం మీకు పత్రిక పంపగలం అన్న గ్యారంటీ ఆయా పత్రికల వాళ్లు ఇవ్వగలరా? లేక ఇస్తున్నారా? ఆలోచించాలి!

'జీవితచందాలన్నవి' కేవలం దొరికిన కాడికి దొరికినంత దండుకోడానికే నన్నది 'సత్య'దూరం కాదు. ఇది బైబిల్లో పట్టున్న వారు చెప్పిందే!! పాఠకులందరూ ఇట్టి విషయాలు గమనించాలి. మరి 'క్రైస్తవనాడు' సంగతో? అన్న సందేహానికి ముందే జవాబిచ్చాం. 'జీవితచందా' అడగమని. సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. ఇప్పటికే గతేడేండ్లనుంచి ఎందరో 'క్రైస్తవనాడు' చదివే పాఠకులున్నారు. కాబట్టి 'సంవత్సరచందా' మాత్రమే అడుగుతాం. 'క్రైస్తవనాడు' తొలిపేజీ నుంచే 'సువార్త'తో మొదలెట్టి తదుపరి పేజీల్లో బైబిల్లోగల అనేక సంగతులను ఆశ్చర్యకర రీతిలో వివరిస్తుంది. 'సువార్త'కు, 'సువార్త సహకారానికి' ఒక సంవత్సరం ముందునుంచే సిద్ధపడాలని బైబిలే ఘంటాపథంగా చెబుతుంది. అందుకే మేం కేవలం సంవత్సరచందా మాత్రమే అడుగుతాం. వాక్యానికి లోబడే పరిచర్య చేస్తాం. అందుకు 'దేవునికి స్తోత్రం'.

**మీ చందా పంపండని ఏనాడూ అడుగుట లేదు:**

పాఠకులకు ఫోన్ చేసో లేక ఉత్తరమేసో మీ చందా పంపండని 'క్రైస్తవనాడు' ఏనాడూ అడుగలేదు. అందుక్కారణం... క్రైస్తవులను అడగనవసరం లేదు. ఎందుకంటే వారు అడక్కమునుపే ఇచ్చే దేవుని కలిగున్నవారు. అదే మాదిరి చూపుతారు. అట్టివారే యేసుకు తమ్ముళ్లు, చెల్లెళ్లు.. తద్వారా దేవునికి పిల్లలు. దేవుని పిల్లలను ఆయన పని చేయుటకు ప్రత్యేకించి అడగక్కర్లేదు. ఆయాచితంగా వచ్చే వాటికై వారు వెంపర్లాడరు. ఉచితంగా ఏదీ తీసుకోరు. తాము పొందిన దానికి తగ్గట్లు ఇస్తారేగాని ఎవరికీ ఋణస్థులు కారు.. కాలేరు!

దేవుని జ్ఞానాన్ని నీ ఆస్తి అంతా ఇచ్చి కొనుక్కోమంటుంది బైబిలు. కాబట్టి 'క్రైస్తవులు' తాము ఆయా పేపర్ల ద్వారా ఎంతగా దేవుని జ్ఞానాన్ని నేర్చుకుంటుంటారో అంతాగా వెల చెల్లిస్తూనే ఉంటారు. అందుకు భిన్నంగా ఉన్న వారు క్రైస్తవులే కారంటుంది బైబిలు. పిసినార్లు (లోభులు) 'క్రైస్తవులే' కారు... కాలేరు అని నిర్ద్వందంగా చెబుతుంది బైబిలు. **'సర్వసత్యాన్ని' ఆకళింపు చేసుకొంటూ ఆచరణలో చూపేవారికి దైవాశీర్వాదాలన్నవి వాటంతటవే వస్తాయి.**

- బ్రదర్ వైకెయార్

# తెలుసుకుందాం!

### ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ పుట్టిన పద్దెనిమిది వారాల తరవాత చిన్న పిల్లలకు వేలి ముద్రలు ఏర్పడతాయి.

❖ సంవత్సరానికి నలభై వేల స్కూలు బస్సులు తయారవుతున్నాయి.

❖ స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ చూపుడు వేలు ఎనిమిది అడుగులు ఉంటుంది.

❖ మనుషులకు ఎడమ చేతివాటం ఉన్నట్టే... పిల్లులకూ ఉంటుంది. అవి దేనికైనా ఎడమకాలునే ఉపయోగిస్తాయి.

❖ టైగర్ షార్క్ పిల్లలు తల్లి కడుపులో ఉన్నప్పుడు ఒకదానితో ఒకటి పోట్లాడుతాయి. ఆ కొట్లాటలో ప్రాణాలు నిలుపుకున్నవే బతికి బయటపడతాయి.

❖ అమెరికాలో ప్రతి సంవత్సరం 30 మిలియన్ల ప్రజలు ఏదో ఒక 'ఫ్లూ' బారిన పడుతున్నారని అంచనా.

❖ చీమలు తొంభై రోజులు బతుకుతాయి.



❖ 107.6 డిగ్రీల జ్వరం వస్తే మెదడు చిట్లిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.



❖ కనుగుడ్డు ఒక ఔన్స్ బరువుంటుంది

❖ 1967 సవంత్సరంలో మొదటి సారి గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతం అయింది. ఈ ఆపరేషన్ దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో జరిగింది.

❖ ఒలింపిక్ టార్చ్ మూడు పౌన్ల బరువు ఉంటుంది.



కరాటే అనే పదానికి అర్థం 'నిరాయుధుడు'

❖ పక్షుల కళ్లు వాటి తలలో యాభై శాతం భాగాన్ని ఆక్రమిస్తాయి. అదే మనకైతే కేవలం ఐదు శాతమే.

